క్లుప్తంగా

రూ.4 లక్షలతో రోడ్డు నిర్మాణం



శ్రీదేవి నగర్‌లో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ శంకర్

నరసన్నపేట: మండల కేంద్రంలోని శ్రీదేవి నగర్ ప్రధాన వీధిలో రూ.4 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని సర్పంచ్ బూరల్లి శంకర్ అన్నారు. సోమవారం ఉదయం రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, వార్డు సభ్యుడు ఆర్.శ్రీధర్(బుజ్జి), వైఎస్సార్‌సీపీ నాయకులు పాట్నూరు ప్రసాద్, నేతింటి సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

డీఏను వెంటనే ప్రకటించాలి



ఎమ్మెల్యే గోవిందరావుకు వినతిపత్రం అందజేస్తున్న రమేష్‌బాబు

హిరమండలం: దసరా సందర్భంగా డీఏను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) జిల్లా అధ్యక్షుడు సీర రమేష్‌బాబు అన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ఉపాధ్యాయ సమస్యలపై సోమవారం వినతిపత్రం అందించారు. పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని, 30 శాతం పిట్‌మెంట్‌ను తక్షణమే ప్రకటించాలని, దసరా సందర్భంగా డీఏలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రక్తదానం.. ప్రాణదానం

సారవకోట: రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని డీసీహెచ్‌ఎస్‌ఓ కళ్యాణబాబు అన్నారు. మండలంలోని బుడితి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీహెచ్‌ఎస్‌ఓ మాట్లాడుతూ సుగర్, బీపీ బాగా పెరిగాయని వాటిని నియంత్రించుకునేందుకు ప్రతి ఒక్కరూ తగినంత వ్యాయామం చేయాలని, ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. గతంతో పోల్చుకుంటే మాతాశిశు మరణాల రేటు తగ్గిందన్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ మురళి, ఆస్పత్రి సూపరింటెండెంట్ చైతన్య, సీతారాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నారాయణమూర్తి

పాతపట్నం: మండల కేంద్రంలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు బి.నారాయణమూర్తి అధికారులను కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (మీ కోసం) కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీకి పన్ను రూపంలో, ప్రభుత్వం నుంచి నిధులు వస్తున్నా మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. వర్షకాలంలో కనీసం వీధుల్లో బ్లీచింగ్ కూడా వేయడం లేదని, పలు వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు కూడా లేవన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా..



రజత పతకం అందుకుంటున్న కృపాసింధు

మెళియాపుట్టి: శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు పెద్దమడి ప్రభుత్వ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు అర్హత సాధించారు. ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు నాగార్జున యూనివర్సిటీ (గుంటూరు)లో నిర్వహించిన అండర్ 18 విభాగం నుంచి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు సత్తా చాటారు. ఎం.కృపాసింధు లాంగ్ జంప్‌లో రెండో స్థానంలో నిలిచి రజత పథకం సాధించి అంతర్జాతీయ క్రీడా పోటీలకు అర్హత సాధించారు. 110 మీటర్ల హర్డిల్స్‌లో బి.గోవింద్ నాల్గో స్థానం, కె.అశోక్ కుమార్ హైజంప్‌లో నాల్గో స్థానంలో నిలిచారు. వీరికి కళాశాల సిబ్బంది ప్రిన్సిపాల్ లక్ష్మునాయుడు, వైస్ ప్రిన్సిపాల్ రామానంద్, పీడీ లక్ష్మణమూర్తి, తల్లిదండ్రులు అభినందించారు.

వైద్యుల సమ్మెతో..
రోగుల అవస్థలు

- ఓపీ చూడని వైద్యులు
- డిమాండ్లు నెరవేర్చాలని డాక్టర్ల నిరసన



పాతపట్నం: గంగువాడ పీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న వైద్యుడు సీటు



పాతపట్నం: గంగువాడ పీహెచ్‌సీలో వైద్యులు లేకపోవడంతో ఓపీ వద్ద రోగులు

పాతపట్నం: మండలంలోని గంగువాడ, బైదలాపురం పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న వైద్యులు సోమవారం సమ్మె చేపట్టారు. గంగువాడ పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు శివ కుమార్, పూర్ణిమ, బైదలాపురం పీహెచ్‌సీ వైద్యురాలు సత్యవాణి ఓపీ చూడకుండా నిరసనలో పాల్గొన్నారు. స్టాఫ్‌నర్స్ ఎస్.రోజమ్మ వైద్య సేవలు అందించారు. వైద్యులు శివకుమార్, పూర్ణిమ మాట్లాడుతూ జీఓ 99 ద్వారా కోత విధించిన ఇన్ సర్వీస్ పీజీ కోటా పునరుద్ధరణ 20 శాతం నుంచి 30 శాతానికి పెంచాలని, గిరిజన ప్రాంతం పీహెచ్‌సీలో పనిచేస్తున్న వైద్యులుకు ప్రత్యేక అలవెన్స్‌లు ఇవ్వాలని, 104 సంచార చికిత్స అలవెన్స్‌లు ఇవ్వాలని, కాంట్రాక్ట్ బెసిక్ కాలంలో పనిచేసిన వారికి ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వెలవెల..

హిరమండలం: హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సమ్మెబాట పట్టారు. అత్యవసర సేవలు మాత్రమే అందించారు. ఓపీ చూడడం లేదని తెలపడంతో రోగులు వెనుదిరిగారు.

విధులకు దూరంగా..

బూర్జ: మండలంలో గుత్తావల్లి, బూర్జ పీహెచ్‌సీలున్నాయి. ఈ రెండు పీహెచ్‌సీల్లో ముగ్గురు వైద్యులు మాత్రమే ఉన్నారు. గుత్తావల్లిలో వైద్యులు పి.రోజా, ఎం.సతీష్, బూర్జలో జి.రాజశేఖర్ ఉన్నారు. వీరు అత్యవసర కేసులు మాత్రమే చూశారు.



హిరమండలం: ఖాళీగా ఉన్న హిరమండలం పీహెచ్‌సీ

అత్యవసర కేసులే చూశారు..



బూర్జ పీహెచ్‌సీలోని వైద్యులు వైద్య సేవలు అందించలేదు. అత్యవసర కేసులు మాత్రమే చేశారు. అన్ని కేసులు చూడకపోవడంతో దిగువ స్థాయి సిబ్బందే వైద్యం అందజేశారు.

– గంగు సాయి, బూర్జ గ్రామం

సిబ్బందితోనే వైద్యం.



గుత్తావల్లి పీహెచ్‌సీకి వైద్యం కోసం వెళ్లాను. వైద్యులు ఇద్దరూ విధులు బహిష్కరించారు. సిబ్బంది మాత్రమే వైద్యం అందజేశారు.

– ఎస్.సత్యవతి, గుత్తావల్లి గ్రామం, బూర్జ మండలం



బూర్జ: వైద్యం అందజేస్తున్న గుత్తావల్లి పీహెచ్‌సీ సిబ్బంది

కోతుల నుంచి కాపాడండి

- జేసీకి విన్నవించిన గిరిజనులు



వరి మొక్కలు చూపిస్తున్న తూముకొండ రామచంద్రాపురం గిరిజనులు

మెళియాపుట్టి: తమను కోతుల బెడద నుంచి కాపాడాలని పరశురాంపురం పంచాయతీ పరిధిలోని తూముకొండ రామచంద్రాపురం గ్రామానికి చెందిన పలువురు గిరిజనులు కోరారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌ను శ్రీకాకుళంలో కలిసి కోతుల నుంచి రక్షణ కల్పించాలని సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. గతకొంత కాలంగా ఎక్కడినుంచో వందల సంఖ్యలో కోతులు తీసుకువచ్చి తమ గ్రామంలో విడిచిపెట్టినట్లు సర్పంచ్ తెంబూరు ప్రసాదరావు (వైఎస్సార్‌సీపీ నాయకుడు) తెలిపారు. పట్టపగలే ఇళ్లల్లోకి వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. పంటలను నాశనం చేస్తున్నాయన్నారు. చిన్నపిల్లలు బయట కనిపిస్తే వెంబడిస్తూ ఇబ్బంది పెడుతున్నాయని వాపోయారు. దీనిపై జేసీ స్పందిస్తూ.. కోతులు పట్టేవారిని తీసుకువచ్చి పట్టించాలని, గ్రామ పంచాయతీ నిధులను ఖర్చు చేయాలని అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో మన్మధరావు, వసంత కుమార్, వినోద్, శ్యామ్, భాస్కరరావు తదితరులు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ



సారవకోట: మండల పరిషత్ కార్యాలయ పరిపాలన విభాగం అధికారిగా ఎస్.వి.రమణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏఓగా విధులు నిర్వహించిన చిన్నమ్ముడు ఇటీవల ఉద్యోగోన్నతిపై జలుమూరు ఎంపీడీఓగా వెళ్లారు. ఇక్కడకు జిల్లా పరిషత్ నుంచి ఎస్.వి.రమణ వచ్చారు.

సొంత నిధులతో రోడ్డు ఏర్పాటు



రహదారి నిర్మాణం పనులు చేపడుతున్న దృశ్యం

పాతపట్నం: పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారి ఆలయంలో సోమవారం సీసీ రహదారి నిర్మాణం పనులు చేపట్టారు. పాతపట్నం అంతరాబ జంక్షన్‌కు చెందిన భక్తుడు కుమ్మరి అప్పన్న తన సొంత నిధులు రూ.60 వేలతో సీసీ రహదారి నిర్మాణం చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదానికి వెళ్లడానికి, రావిచెట్టు వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించడానికి ఈ సీసీ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని ఆలయ సిబ్బంది తెలిపారు.

53 మందికి నేత్ర పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొత్తూరు: మండలంలోని గురండి గ్రామంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో రాగోలు జెమ్స్ ఆస్పత్రి వైద్యులు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు, సర్పంచ్ బోర సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు. 53 మందికి ఆప్తాలమిక్ ఆఫీసర్లు ఇప్పిలి జానకిరామయ్య, ఈశ్వరరావు కంటి పరీక్షలు నిర్వహించారు. 21 మందికి కంటి ఆపరేషన్లకు గుర్తించినట్లు వైద్యులు చెప్పారు. వీరికి అక్టోబర్ 6వ తేదీన జెమ్స్‌లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

వైద్యులను నియమించండి

సారవకోట: బుడితి సీహెచ్‌సీలో గైనిక్ వైద్యులను నియమించాలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దృష్టికి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, సర్పంచ్ శంకరరావు తీసుకువచ్చారు. సోమవారం బుడితి సీహెచ్‌సీలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినప్పుడు రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జనరేటర్‌ను మంజూరు చేయాలని సభ్యులు కోరారు. డీసీహెచ్‌ఎస్‌ఓ కళ్యాణబాబు, వైద్యుడు చైతన్య, ఎంపీటీసీ మురళి, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవిగా..



నరసన్నపేట: వీరన్నాయుడు కాలనీలో సరస్వతీదేవిగా సంతోషిమాత



ఆమదాలవలస: ఎస్‌ఆర్‌సీపేటలోని సత్య సాయి బాబా ఆలయంలో సరస్వతీదేవికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పాతపట్నం: రంకిణిలో సరస్వతీ దేవి విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవిని సరస్వతిదేవిగా సోమవారం అలంకరించారు. పలుచోట్ల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయాలు, దుర్గాదేవి మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: మాకివలస రామాలయంలోని సరస్వతీ విగ్రహం వద్ద చిన్నారులకు అక్షరభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు



సారవకోట: చీడిపూడి రామకోటేశ్వర స్వామి ఆలయంలో పెన్నులతో అలంకరించిన సరస్వతీదేవి విగ్రహం



పాతపట్నం: సరస్వతీ దేవిగా నీలమణిదుర్గ అమ్మవారు



జలుమూరు: జలుమూరు ఎంపీపీఎస్‌లో సరస్వతీదేవికి పూజలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు, విద్యార్థులు



సారవకోట: సారవకోటలోని స్వర్ణమణి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సరస్వతీదేవి పూజల్లో పాల్గొన్న విద్యార్థులు



సరుబుజ్జిలి: పురుషోత్తపురంలోని సూర్య నారాయణ స్వామి ఆలయంలో సరస్వతీదేవిగా దుర్గాదేవి



ఆమదాలవలస: మెట్టక్కివలసలో సరస్వతీదేవి పూజల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్‌కుమార్

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా..
డిజిటల్ బుక్..



జలుమూరు: కొమనాపల్లి వైఎస్సార్ జంక్షన్‌లో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గోపి, నాయకులు



నరసన్నపేట: పార్టీ కార్యాలయం వద్ద డిజిటల్ బుక్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఆరంగి మురళి, నాయకులు



సారవకోట: డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, నాయకులు



హిరమండలం: ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, నాయకులు



హిరమండలం: హిరమండలంలో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మెళియాపుట్టి: వైఎస్సార్ విగ్రహం వద్ద డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ మండల కన్వీనర్ పోలాకి జయమునిరావు, నాయకులు



కొత్తూరు: కొత్తూరులోని విగ్రహం వద్ద డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సవర సావిత్రి, పార్టీ నేతలు



సరుబుజ్జిలి: సరుబుజ్జిలిలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



బూర్జ: మదనాపురంలో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు, కేసులకు గురవుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులకు అండగా ఉండేందుకే పార్టీ అధిష్టానం డిజిటల్ బుక్‌ను తీసుకువచ్చిందని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు అన్నారు. ఆమదాలవలస, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో డిజిటల్ బుక్ పోస్టర్, క్యూఆర్ కోడ్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీలోని అన్ని విభాగాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: పాతపట్నంలోని అంతరాబ కూడలి వద్ద డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

కళింగవైశ్య అధ్యక్షుడిగా మధుసూదనరావు



పాతపట్నం: పాతపట్నం కళింగ వైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కలివరపు మధుసూదనరావును ఏకగ్రీవంగా సోమవారం ఏన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు శాసనపూరి మహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు మాట్లాడుతూ ఐక్యంగా పనిచేసి సంఘాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావును సంఘ సభ్యులందరూ కలిశారు. నూతన అధ్యక్షుడిని, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. యరుకోల కృష్ణారావు, మాజీ అధ్యక్షుడు శాసనపూరి మధుబాబు, దేవరశెట్టి వెంకటరమణ, కోరాడ మురళి, మోనంగి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ లాడ్స్ పనుల వివరాలు తెలియజేయండి



కమిషనర్‌కు దరఖాస్తున్న అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆమదాలవలస: మున్సిపాలిటీలోని 23 వార్డుల్లో 2014 నుంచి 2019 మధ్యలో ఎంపీ లాడ్స్‌తో చేపట్టిన పనుల వివరాలు తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్ టి.రవిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బూత్ విభాగం నాయకుడు, మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషన్‌ను కలిసి ఆర్‌టీఐ ద్వారా దరాఖాస్తును అందజేశారు. పనులు వివరాలు, దానికి తగిన సమాచారం అందించాలని కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పొడుగు శ్రీను, పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అన్నెపు సంజయ్ కుమార్, దుంపల సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

కొత్తూరు: మండలంలోని పొనుటూరు పంచాయతీలో అవసరమైన చోట 50 విద్యుత్ స్తంభాలు సోమవారం ఏర్పాటు చేయించారు. సర్పంచ్ ఎద్దు చామంతి ఆధ్వర్యంలో పనులు చేపట్టారు.